# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శుక్రవారం, 21 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 200 పేజీలు 08 వెల : 6/-





## తప్పులు కొనసాగితే హైడ్రాను రద్దు చేస్తాం

- వాటి నమోదుకు రిజిస్టర్ పెట్టాలేమో!దోపిడీ దొంగల్లా వ్యవహరించొద్దు
- హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం
- భూముల రక్షణకు వ్యతిరేకం కాదు.. చట్ట ప్రకారమే జరగాలని స్పష్టీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఎందుకంత తొందర.. ఏం చేసినా చట్ట ప్రకారం చేయాలే తప్ప ఇష్టం వచ్చినట్లు కాద'ంటూ గురువారం హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా ఏకపక్ష చర్యలను తప్పుబట్టింది. వీటన్నింటినీ నమోదు చేయడానికి రిజిస్టర్ పెట్టాల్సి వస్తుందేమోనని వ్యాఖ్యానించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే హైడ్రాను రద్దు చేస్తామని ఒక దశలో హెచ్చరించింది. 'సరైన విచారణ నిర్వహించకుండా వారాంతాల్లో కూల్చివేతలకు పాల్పడుతున్నారు. దోపిడీ దొంగలు మాత్రమే అలా వ్యవహరిస్తారు. ఆక్రమణలు, అనుమతి లేని భవనాల కూల్చివేతకు మేం ఏ మాత్రం వ్యతిరేకం కాదు. కానీ ప్రతి దానికి చట్టం అంటూ ఉంటుంది. చట్టాలను అమలు చేసి తీరాల్సిందే' అని తేల్చిచెప్పింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగిలో మూడు గుంటల భూమిలోని షెడ్‌ను ఎలాంటి సమాచారం లేకుండా ఆదివారం కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ ప్రవీణ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ హైకోర్టు ఎదుట హాజరయ్యారు. హైడ్రా న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సెలవు రోజుల్లో కూల్చివేతలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మిగతా 7లో..

# జగన్ కోసం కృష్ణార్పణం

### బిఆర్ఎస్ పాలనలోనే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం

- ఆంధ్రప్రదేశ్ జల దోపిడీకి కెసిఆర్ సహకరించారు
- జగన్‌తో దోస్తీ కారణంగానే ఎపికృష్ణా జలాలను దోచుకెళ్లినా.. కెసిఆర్ నోరు విప్పలేదు
- మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలను నాశనం చేశారు
- ఎస్ఎల్‌బిసి పూర్తి చేయాలని అడిగితే వెటకారంగా మాట్లాడారు
- ఆరు నెలల్లో టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తాం
- కాళేశ్వరం అప్పు రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ పాలనలో నీటిపారుదల రంగాన్ని భ్రష్టు పట్టించారని, నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చి న బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో తెలంగాణకు తీ రని అన్యాయం చేశారని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కు మార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. కృష్ణా నది జల కేటాయింపులకు సంబంధించి తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీ కేటాయింపులపై కెసి ఆర్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తెలంగాణ కు తీరని అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని వారు చెప్పారు. నీ టి కేటాయింపులు లేకుండా కేంద్రం అనుమతులు లేకుండా వారి అవినీతి పనుల కోసమే బిఆర్ఎస్ ప్ర భుత్వం సాగునీటి ప్రాజెక్టులు కట్టిందని ఆరోపించా రు. గురువారం జలసౌధలో మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ లక్ష కోట్లు ఖర్చు చేసి కొత్త గా ఒక్క ఎకరం కూడా సేద్యంలోకి తీసుకు రాలేక పోయారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం రూ.25,500 కోట్లు ఖర్చు చేసి ఏమీ సాధించలేకపోయారని ఎద్దేవచేశారు. నాడు ఏపీ సీఎం జగన్‌తో మిలాఖత్ అయ్యి కృష్ణానదీ జలాల తరలింపునకు బీఆర్ఎస్ సర్కారు సహకరించిందంటూ నాటి కృష్ణా నీటి వినియోగం గణాంకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం వారి అక్రమ చర్యలు ఎండగడుతూ వారి అవినీతిని నిలదీస్తున్నందుకు మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వంపై అసంబద్ధమైన ఆరోపణలు చేస్తుండడం సిగ్గుచేటని మంత్రులు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో ఎస్.ఎల్.బి.సి, పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, డిండి వంటి వంటి కృష్ణా బేసిన్ లో ప్రాజెక్ట్ లు పూర్తి చేసి ఉంటే ఏపీ నీటి దోపిడీ జరిగే అవకాశమే ఉండేది కాదన్నారు. ఉదయ్‌పూర్‌లో సానుకూలత : ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్‌లోని ఉదయ్ పూర్‌లో జరిగిన జాతీయ నీటిపారుదల మంత్రుల సదస్సులో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌ను కలసి తెలంగాణలో నీటిపారుదల అంశాలై ఎంతో సానుకూలంగా స్పందించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దూషించేందుకు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. లక్ష కోట్లకు పైగా అప్పుచేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇది తప్పుడు డిజైన్, నాసిరకం నిర్మాణం

మిగతా 7లో..

# ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా?

- రాజలింగమూర్తి హత్య వెనుక బిఆర్ఎస్ నేతల హస్తం
- కిరాయి గూండాలతో చంపించారు
- నిప్పులు చెరిగిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రాజలింగమూర్తి హత్యపై ముఖ్యమంత్రి సీరియస్
- వివరాలు అడిగి తెలుసుకున్న సిఎం
- తరలో సిబిసిఐడికి కేసు అప్పగింత
- భూవివాదంతోనే హత్య?



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ దోపిడీని ప్రశ్నించిన రాజలింగమూర్తిని దారుణంగా హత్య చేశారని, ఈ హత్య వెనుక కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావుల పాత్ర కీలకంగా ఉందని రో డ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రె డ్డి ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కిరాయి గూండాలతో ఈ హత్య చేయించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ రోపించారు. గురు వారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ ఫ్యామిలీ అక్రమాలను బయటపెడితే చంపేస్తారా..? అని ఆయన ప్రశ్నించారు. పదేళ్లు దోచుకున్న బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు హత్యా రాజకీయాలు ప్రారంభించిందన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్‌కు శిక్ష పడుతుందని కెటిఆర్ ఆదేశాలతోనే మాజీ ఎమ్మె ల్యే గండ్రావెంకటరమణారెడ్డి తన భర్తను హత్య చేయించారని మృతుడి భార్య, కూతురు ఆరోపిస్తుంటే గండ్రా వెంకటరమణారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి పోలీసులకు లొంగిపోమని చెప్పకుండా హరీశ్ రావు ప్రెస్ మీట్ పెట్టి కృష్ణా వా టర్ అంటూ డైవర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. హరీశ్ రావు నీవు మనిషివే నా? నీకు మానవత్వం ఉందా అని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు.

హత్య కేసును సిబిసిఐడీ విచారణకు అప్పగించాలి : రాజలింగమూర్తి హత్య కేసును సిబిసిఐడీ విచారణకు అప్పగించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు సత్వరమే శిక్ష పడేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ హత్యను సిఎం రేవంత్ రెడ్డి కూడా సీరియస్‌గా తీసుకున్నారని ఆయన చెప్పారు. తెలంగాణలో హత్యా రాజకీయాలకు తావు లేదన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్‌కు దోషిగా శిక్ష పడుతుందని కెసిఆర్, కెటిఆర్ హత్య చేయించారని రాజలింగమూర్తి కూతురు, భార్య చెబుతున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో నిందితులకు బిఆర్ఎస్ టికెట్ ఇచ్చిందని మంత్రి గుర్తు చేశారు. వరంగల్‌లో ఎంపిడిఓను బిఆర్ఎస్ వాళ్లే హత్య చేశారని అప్పటి సిపి రంగనాథ్ చెప్పారని మంత్రి కోమటిరెడ్డి గుర్తు చేశారు. కెసిఆర్ కిరాయి హత్యలు చేయించడమే తప్ప కెసిఆర్‌తో ఏమీ కాదని మంత్రి కోమటిరెడ్డి దుయ్యబట్టారు. కెసిఆర్ 15 నెలల నుంచి ఫాంహౌస్ నుంచి ఎప్పుడైనా బయటకు వచ్చారా? అని ఆయన నిలదీశారు.

చక్రధర్‌గౌడ్‌కు రక్షణ కల్పిస్తాం : లగచర్లలోనూ కలెక్టర్‌పై హత్యాయత్నానికి పాల్పడింది బిఆర్ఎస్‌కు చెందిన సురేశ్ అని ఆయన పేర్కొన్నారు. ఆయనపై రౌడీ షీట్ కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగకుండా ఉ ండటమే బిఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాం గ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కెసిఆర్ అంటున్నారని, హత్యలు రాజకీయాలే మీ గ్రాఫా..? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. కిరాయి హత్యలు చేయించడం తప్ప కెసిఆర్‌తో ఏమీ కాదని మంత్రి అన్నారు. అవినీతిపై పోరాడే వారికి తమ ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. హరీశ్ రావు మీద పోరాటం చేస్తున్న చక్రధర్‌గౌడ్ కు రక్షణ కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణను పదేళ్లు దోచుకొని ఎదురు తిరిగిన వాళ్లను చంపేస్తారా..? అని ఆయన ప్రశ్నించారు.

## విద్యుద్ఘాతానికి కుటుంబం బలి

### ఒకరిని కాపాడబోయి మరొకరు..ముగ్గురు మృతి

### బోధన్ మండలం పెగాడపల్లి శివారులో ఘటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఒకరిని కాపాడబోయి మరొకరు వరుసగా ఒకే కుటుంబంలోని ముగ్గురు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందారు. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామ శివారులోని ఓ రైతుకు చెందిన పంట పొలంలో చోటు చేసుకుంది. దీంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బోధన్ రూరల్ సీఐ విజరు బాబు తెలిపిన వివరాల ప్రకారం.. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన గంగారాం, బాలమణి దంపతులు వ్యవసాయ కూలీలుగా పనిచేయడంతో పాటు పందులు పెంచుతూ జీవనం సాగిస్తున్నారు. ఎప్పటిలాగే గురువారం పందులు.. పెగడాపల్లి గ్రామంలో మేతకు వెళ్లడంతో వాటికి తేవడానికి గంగారాం(45), బాలమణి(38), కుమారుడు కిషన్(22) వెళ్లారు. ఈ క్రమంలో కొన్ని పందులు పంట పొలాలవైపు వెళ్లగా వాటిని పట్టుకునే క్రమంలో

మిగతా 7లో..

# తెలంగాణలో విద్యకు పెద్దపీట

- విద్య కేంద్రం గుత్తసొత్తు కాదు
- ఉమ్మడి జాబితాలోని అంశమే మోడీ సర్కార్ వైఖరితో రాష్ట్రాలు రిబ్బన్ కటింగ్‌లకే పరిమితమవుతాయి
- స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యనందించలేం
- దీనిపై ఉమ్మడి లక్ష్యంతో పోరాడుదాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అభివృద్ధికి విద్యను మూలస్తంభంగా భావించిన తమ ప్రభుత్వం తెలంగాణలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని భట్టి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపిస్తునట్టు వివరించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామనీ, పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు ప్రాధాన్యత క్రమంలో బోధనా సిబ్బంది పోస్టుల భర్తీ చేపట్టినట్టు తెలిపారు. ఉన్నత విద్యా వ్యవస్థ బలోపేతానికి కావాల్సిన నిధులతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు వివరించారు. విద్యార్థుల నమోదు సగటు జాతీయ స్థాయిలో 28.4 శాతం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాలతో అది 40 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. ”విద్య అనేది కేంద్రం గుత్తసొమ్ము కాదు. ఇది ఉమ్మడి జాబితాలోని అంశం. ఆయా రాష్ట్రాలు వారి ప్రజలకు సరిపోయే విద్యాసంస్థలను, వ్యవస్థలను నిర్మించుకుంటాయి, విద్య, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కేంద్రం గౌరవించాలి. ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి పోలిక ఉండదు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రమూ అందించ లేదు. మోడీ సర్కార్ వైఖరి ఇలాగే ఉంటే రాష్ట్రాలు రిబ్బన్ కటింగ్‌లకే పరిమితమవుతాయి. దీనిపై అందరం ఉమ్మడి లక్ష్యంతో పోరాడుదాం” అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. గురువారం కేరళలోని తిరువనంతపురంలో జరిగిన జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో ఆయన మన రాష్ట్రం తరపున పాల్గొని ప్రసంగించారు. యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణ విద్యారంగంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆయన ఈ సందర్భంగా వివరించారు.

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
21-02-2025
2

## హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాకు తరలిన న్యూడెమోక్రసీ కార్యకర్తలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాకు నిజామాబాదు నుంచి వందలాదిమంది న్యూడెమోక్రసీ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటిన పూర్తిస్థాయిలో 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదని, 420 ఎన్నికల హామీలను కూడా అమలు చేయాలని, విద్య వైద్య సౌకర్యాలను పేద ప్రజలకు ఇవ్వాలని, ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా వేల మంది న్యూడెమోక్రసీ కార్యకర్తలతో నిర్వహించటం జరుగుతుందని అన్నారు.తరలి వెళ్లిన వారిలో న్యూడెమోక్రసీ నాయకులు నీలం సాయిబాబా, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, సాయినాథ్, గంగాధర్, సాయిరెడ్డి, సత్యం, భారతి, దాసు, నర్సయ్య, వందలాదిమంది కార్యకర్తలు తరలి వెళ్లారు.

# పంటల క్రయవిక్రయాలను నిశితంగా పర్యవేక్షించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
### రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశం





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఎర్రజొన్న, తెల్లజొన్న, పసుపు పంటల అమ్మకాలు ప్రారంభం అయి నందున క్రయవిక్రయాలను నిశితంగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. పంట దిగుబడులను విక్రయించే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రేడర్లు, సీడ్ వ్యాపారులు మార్కెట్ రేటుకు అనుగుణంగా ధరను చెల్లిస్తూ, రైతుల వద్ద నుంచి పంటను సేకరించేలా చూడాలన్నారు. జొన్న, పసుపు పంటల దిగుబడులు చేతికందుతున్న నేపథ్యంలో, గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు, ట్రేడర్లు, విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుత సీజన్ లో సాగు చేసిన జొన్న, పసుపు పంటల విస్తీర్ణం, పంట దిగు బడులు, ఎర్రజొన్న రైతులతో ఆయా కంపెనీల వ్యాపారులు కుదుర్చుకున్న ఒప్పందం, స్వేచ్ఛ విఫణిలో ఆయా పంటలకు లభిస్తున్న ధర, మార్కెట్ డిమాండ్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులతో కుదుర్చుకున్న బైబ్యాక్ ఒప్పందానికి కట్టుబడి తెల్లజొన్న, ఎర్రజొన్న కొనుగోళ్లు జరగాలని, రైతులు బయట మార్కెట్లో ఎక్కువ ధరకు ఇతర ట్రేడర్లకు పంట అమ్ముకోవాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ సీడ్ వ్యాపారులకు సూచించారు. మార్చి నెల 15వ తేదీ వరకు మార్కెట్ కు జొన్న, పసుపు పంట దిగుబడులు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సాఫీగా క్రయవిక్రయాలు జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పసుపు పంటను బాగా ఆరబెట్టి తీసుకుని వచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, తద్వారా పూర్తిస్థాయిలో వారు మార్కెట్ డిమాండ్ మేరకు ధర పొందవచ్చని అన్నారు. తేమ శాతం కారణంగా రైతులు నష్టపోకూడదని సూచించారు. మార్కెట్ యార్డుకు పసుపు నిల్వలను రైతులు తీసుకువచ్చిన వెంటనే జాప్యానికి తావులేకుండా వెంటదివెంట తూకం జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. డైరెక్ట్ పర్చేస్ సెంటర్ ల ద్వారా రైతులు పంటలు విక్రయించేలా చూడాలన్నారు. క్రయవిక్రయాలకు సంబంధించి ఇది ఎంతో కీలక సమయం అయినందున జాగరూకతతో విధులు నిర్వర్తించాలని, ఏ దశలోనూ రైతులు నష్టపోకుండా, ఇబ్బందులకు గురికాకుండా అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయాన్ని పెంపొందించుకుని పంటల క్రయవిక్రయాలు సాఫీగా జరిగేలా చొరవ చూపాలన్నారు. పంట విక్రయించిన రైతులకు వెంటవెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఎక్కడ కూడా వ్యాపారులు కూడబలుక్కుని ధర తగ్గించారనే ఫిర్యాదులు రాకూడదని, మార్కెట్ డిమాండ్ ను అనుసరిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో ట్రేడర్లు ధర చెల్లిస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలని అన్నారు. రైతులను మోసగించే చర్యలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, ఏ.డీ.ఏలు, ఏ.ఓలు, పసుపు ట్రేడర్లు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంచార నీటి నాణ్యత ప్రయోగశాల ద్వారా అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / రెంజల్

నిజామాబాద్ జిల్లా భూగర్భజల శాఖ రెంజల్ లోని ఏం. పి. డి.ఓ కార్యాలయంలో సంచార నీటి నాణ్యత ప్రయోగశాల తెలంగాణ ప్రభుత్వం ద్వారా నీటి నాణ్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో వ్యవసాయదారులు, విద్యార్థులు, భూగర్భజల వినియోగదారులు పాల్గొని వారికి నీటి నాణ్యత పై గల సందేహాలను నివృత్తి చేస్తూ వారు తెచ్చిన నీటి నమూనాలను నాణ్యత ప్రయోగశాల ద్వారా పరీక్షించి నీటి నాణ్యత వివరాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు పి. శ్రీనివాసు బాబు, రెంజల్ మండల ఎంపీడీవో వెంకటేష్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, నరేందర్, నామ్దేవ్, సహాయక భూభౌతిక శాస్త్రవేత్త నికత్ పర్వీన్, సహాయక భూగర్భ జల శాస్త్రవేత్త టి. హరీష్, ఏ. సాయిలు, జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు, స్థానికులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజలు భారతీయ జనతా పార్టీకి అధికారాన్ని అప్పగిస్తున్నారు

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్
### డిల్లీ బీజేపీ ప్రభుత్వ ప్రమాణస్వీకారం సందర్భంగా న్యాయవాదుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశ రాజధాని ఢిల్లీలో భాజపా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా లీగల్ సెల్, న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కోర్టు చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న ప్రగతి పథకాలు ప్రజలకు చేరువవతున్న తీరుకు స్పందించిన ప్రజలు భాజపాకు అధికారం అప్పగిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు భాజపా నాయకత్వంలో ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయని జగన్ పేర్కొన్నారు. దేశానికి నూతన జవసత్వాలు అందించి ప్రగతి పథకాలకు నూతన ఒరవడిని మోడీ తీర్చిదిద్దారని అభివర్ణించారు. ఢిల్లీలో భాజపా ప్రభుత్వ ఏర్పాటుకు అండదండలు అందించిన ప్రజలకు జగన్ అభివాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎర్రం విగ్నేష్, మానిక్ రాజు, బిట్ల రవి, వసంత్ రావు, పిల్లి శ్రీకాంత్, విఘ్నేష్, సంతోష్ నాగ్, అంజలి, జయప్రకాష్ లోయ, రాజు, కిషన్ రావు, విక్రమ్, మొహమ్మద్ ఖాసిం, కిరణ్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య




టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం గుర్జాల్ గ్రామానికి చెందిన సోప్పరి మాణిక్యం వయసు 40 సంవత్సరాలు గారు తనకున్న వ్యవసాయ పొలంలో రెండు బోర్లు వేయగా పడక పోవడంతో, అలాగే దుబాయ్ కి వెళ్లి వచ్చినా గాని అతను చేసిన అప్పులు తీరక పోవడంతో, చేసినా అప్పులు ఎలా తీర్చాలని మన వేదన గురి అయ్యి నిన్న ఉదయం 10 గంటలకు తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి, తూలుతూ వస్తుండగా అది గమనించిన అతను కొడుకులైన సంగమేశ్వర్ మరియు సందీప్ లు గమనించి మాణిక్యంలో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి, అక్కడి నుండి సికింద్రాబాద్లోని గాంధీ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందు నిన్న రాత్రి 10 గంటలకు చనిపోయినాడు. భార్య సొప్పరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది..

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్
### స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి
### పి.డి.ఎస్.యు. జి జి కాలేజ్ కార్యదర్శి నసీర్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్నప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ గిరిరాజు కళాశాల పిడిఎస్యు కార్యదర్శి నసీర్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక చట్టాల పై, నిర్ణయాల పైన గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో పి.డి.ఎస్.యు. కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. గిరిరాజ్ కళాశాల కమిటీ కార్యదర్శి నసీర్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యాశాఖ మంత్రి నియమించాలని డిమాండ్ చేశారు. దేశం బాగుపడాలన్నా విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం, కేంద్ర బడ్జెట్లో 10% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు చదువుకోవడానికి కారణమవుతున్న పెండింగ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ పాఠశాలలు చితిలావస్థలో ఉంటే, పాఠశాల విద్యలో 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానం వలన చాలామంది పేద విద్యార్థులు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. వెంటనే డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగవలసిన విశ్వవిద్యాలయాలు కుళ్ళిన కులమత రాజకీయాలలో విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కోల్పోతుందన్నారు. వెంటనే విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తిని ఇవ్వాలని, బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల వేతనాలకే కాకుండా, విద్యాలయాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పి.డి.ఎస్.యు. నాయకులు వినయ, శ్రావణి, అర్చన, తనుజి, నవీన్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాలో పుణ్య స్థానం ఆచరించిన జనసేన పార్టీ నాయకుడు

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సతీ సమేతంగా మహా కుంభ మేళలో గంగా, యమున, సరస్వతి సంగమంలో కుటుంబ సమేతంగా పుణ్య స్థానం ఆచరించారు


## మహా కుంభ మేళా కు బయలుదేరిన నేరల్ తాండ కాంగ్రెస్ యువకులు



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని నేరల్ తాండ కాంగ్రెస్ యువకులు గురువారం బయలు దేరినట్టు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రముఖ పుణ్య క్షేత్ర మైన ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం లో 144 సంవత్సరలకు ఒక్కసారి వచ్చే అత్యంత విశిష్టత గల పుణ్య స్నానాలకు వెళుతున్నటు తెలిపారు.తాజా మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్ గారు,రాథోడ్ సుభాస్ గారు,రాథోడ్ రామ్మోహన్ గారు,బస్సి నర్సింగ్ గారు,ధరవత్ జైరాం గారు,గోతి నానక్ సింగ్ గారు

## పదవులు తీసుకున్న వారు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి..బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఇటీవల నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి సలీం,బాల నగర్ లోని పార్టీ గురువారం బండి రమేష్ ని కలిసి పార్టీ ధ్రువపత్రాన్ని పొందారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ పదవులు ప్రజాసేవకే వినియోగించాలని అధికార దర్పానికి కాదని సూచించారు.సలీం ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాది రెడ్డి యుగేందర్ రెడ్డి, మధు గౌడ్ ,అస్లాం, కిట్టు, భరత్ ,ఆకుల నరేందర్ ముదిరాజ్ ,రంగస్వామి,ప్రణతి ,బాలరాజ్, పర్వేజ్ ,వెంకటేష్ ,తోమస్ తదితరులు పాల్గొన్నారు.

## కేపిహెచ్ బి లో డ్రీమ్ కార్డెల్స్ కలాల ఉయ్యాల స్టూడియోను ప్రారంభించిన వడ్డేపల్లి

### నేటి యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలి.. రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



డ్రీమ్ కార్డెల్స్ కలాల ఉయ్యాల స్టూడియోను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు, కెపిహెచ్ బి డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు వరలక్ష్మి శంకర్ దంపతులు ఆహ్వానం మేరకు వారి కుమారుడు సాయి తెల్లాపూర్ లో ఏర్పాటుచేసిన డ్రీమ్ కార్డెల్స్ కలాల ఉయల స్టూడియో ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని,వారి కరకమలములచే స్టూడియోను ప్రారంభించారు,నేటి యువత ఉద్యోగ అవకాశాల కోసం కాలయాపన స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని, సాయి చేసిన టువంటి ఈ ప్రయత్నం ఫలించాలని,భవిష్యత్తులో మంచి ఫలితాలు పొంది తన కలలను నిజం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,వడ్డేపల్లి రాజే శ్వరరావు సాయిని అభినందించి ఆశీర్వదించారు,అనంతరం తమ ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావుని వరలక్ష్మి శంకర్ దంపతులు సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో కెపిహెచ్ బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి,డివిజన్ నాయకులు సులోచన, శ్రీహరి, మహేందర్, పావని, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు...

TIMES OF VARTHA (21-02-2025)MA_times of varha main (13-2).qxd 2/21/2025 7:08 AM Page 3



# జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

**మాదక ద్రవ్యాల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారీ లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్‌కార్డ్)సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాల న్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వ హించా లన్నారు. ప్రతీ పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా మరియు ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదే విధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవేలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

## జైతపూర్ గ్రామంలో శ్రీమహాలక్ష్మి తల్లికి ఘనంగా బోనాలు...





టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండలం జైతపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులు అత్యంత నియమనిష్టలతో శ్రీ మహాలక్ష్మి తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మహాలక్ష్మి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన అనంతరం 41రోజు అనంతరం నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమంలో భాగంగా శ్రీ మహాలక్ష్మి తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు.బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో మహాలక్ష్మి గుడి వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు. తమ గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని మహాలక్ష్మి తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మంలోని చర్చి కాంపౌండ్ ఫంక్షన్ హాల్ నందు నేరడ మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు ఈశ్వరమ్మ కుమార్తె పల్లి.బేబీ–శ్రీను దంపతుల కుమార్తెలు సంగీత ,లాస్య ల ఓణీల వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యక్రమంలోజిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, మాజీ ఎంపీటీసీ సూరపెల్లి రామారావు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ ఏర్పుల,కొర్లపాటి అంజి,చింతకాని మాల మహానాడు మండల అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ కే సుభాని, చెవుల తిరుపతిరావు, గొర్రెమచ్చు శ్రీను వాసురావు, సొసైటీ డైరెక్టర్, కాశీమల శ్రీనువాసురావు, వల్లమల రాముడు ,బండి అప్పారావు, బండి ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక లైన్స్ ఆధ్వర్యంలో పుట్టపాక ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ టోర్నమెంట్



టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

పుట్టపాక ప్రీమియర్ లీగ్ సీజన్ 1 టొర్నమెంట్ పుట్టపాక లయన్స్ టీం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనికి బహుమతుల స్పాన్సర్గా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గజం సత్యనారాయణ ఇవ్వడం జరిగింది. గత నాలుగు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తూ పుట్టపాక గ్రామ ధ్వజస్తంభం బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తూ ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్‌ని నిర్వహించడం జరిగింది. దీనికి మొదటి బహుమతిగా 12016 రూపాయలు, రెండవ బహుమతిగా 8016లు ఇవ్వడం జరిగింది.బెస్ట్ బ్యాట్స్మెన్,బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కూడా అందజేయడం జరిగింది. ఈ యొక్క క్రీడా మైదానానికి సహకరించిన గుంటోజు బ్రహ్మచారి, నరసింహ చారికి క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు .ఈ ఒక టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం పుట్టపాక గ్రామంలో ఉన్న క్రీడాకారులను వారి యొక్క క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. దీంట్లో మొదటి బహుమతిగా SVLగార్డెన్స్ అందుకోవడం జరిగింది. రెండవ బహుమతిగా వర్కాల చంద్రశేఖర్ ఫాలోవర్స్ టీం గెలవడం జరిగింది. దీంట్లో ఐదు టీంలు భాగస్వాములు అయ్యి ఈ యొక్క టోర్నమెంట్ కి సహకరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పుట్టపాక మాజీ సర్పంచ్ నోముల మాధవ రెడ్డి గారు మాజీ వార్డ్ మెంబర్లు పిట్ట కృష్ణ గజం సత్యనారాయణ, NSUI మండల అధ్యక్షులు గూడ పవన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి కృష్ణయ్య జిల్లా మర్కొండయ్య,పెంబల్ల కృష్ణ,DYFI జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్ , కాంగ్రెసు నాయకులు పిట్ట సుధాకర్ , ఆర్గనైసర్స్ గజం ప్రభు,%ఎం% హఫీజ్, బొమ్మకాంటి అనిల్ ,జోకు చిరంజీవి,జోకు శ్రీకాంత్ ,క్రీడాకారులు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం

- సేవాలాల్ ఆలయం బంజారాలకు ఇచ్చే గౌరవం: గుగులోత్ పంతు
- ఈ ఆధ్యాత్మిక కేంద్రం అన్ని వర్గాల వారి ఐక్యతకు ప్రతీక: బీపీ నాయక్
- ఈ ఆలయం పర్యాటక పుణ్యక్షేత్రం అవుతుంది: బానోతు కొండ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మండల కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని మండల రెవెన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన బంజారా సమాజ్ ఐక్యవేదిక నాయకులు. బంజారా జేఏసీ నాయకులు పెద్దలు గుగులోత్ పంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ వార్డు సభ్యులు బాదావత్ హుస్సేన్ చేతుల మీదుగా వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ ముందుగా తీర్మాన వినతి ప్రతిని చదివి వినిపించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం. ఆయన బంజారా సమాజానికి చేసిన సేవలు మరియు మార్గదర్శకత్వం బంజారాల జీవనోద్ధరణలో కీలకపాత్ర పోషించాయని. ఆయనను గౌరవించేందుకు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేందుకు బోనకల్ మండల కేంద్రంలో ఆలయ నిర్మాణం, బంజారా భవన్ నిర్మాణం చేపట్టాలని బంజారాల ఐక్య కమిటి తీర్మానం చేయడం జరిగిందని,ఈ నిర్మాణం కోసం బోనకల్ మండల కేంద్రంలో తగిన స్థలాన్ని ప్రభుత్వ భూమి నుండి వెంటనే కేటాయించ వలసిందిగా వినమ్ర విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణం ద్వారా బంజారా సమాజం సాంస్కృతిక పరిరక్షణకు భవిష్యత్ తరాల ఐక్యతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ ఆలయం పుణ్య క్షేత్రంగా నిలవడమే కాకుండా, ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్ర మవుతుంది. ఇది బంజారా సమాజం మాత్రమే కాకుండా, మొత్తం సమాజానికి ఐక్యత, శాంతి, సమగ్రాభివృద్ధి యొక్క ప్రతీక అవుతుందని, కావున, మా ఈ వినతిని అత్యవసరంగా పరిగణించి భూమి కేటాయింపుకు మీ అనుమతి ఇచ్చి, తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ని కోరారు. ఈ అంశం పైన గ్రామ పెద్దలు, పలు పార్టీ నాయకులు, మేధావి వర్గాలతో సమాలోచనలు చేసి భూ కేటాయింపులు త్వరగా జరిగేందుకు కృషి చేస్తామని, అందరితో సమిష్టిగా సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో సేవాలాల్ మహారాజ్ సమితి అధ్యక్షుడు గుగులోత్ కిషోర్, ఉపాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, బంజారా పెద్దలు బానోత్ శ్రీనివాసరావు, భూక్యా సైదా, గుగులోత్ శ్రీను, బాదావత్ గాంగు, గుగులోతు నరేష్, బాణోత్ శివలా, హుసేన్, లావూరి వెంకటేశ్వర్లు, బానోతు మురళి, గుగులోతు స్వామి, గుగులోత్ నగేష్,ధారావతు వెంకటేశ్వరరావు, జర్పులా శివకృష్ణ , నూనవత్ శ్రీను, తేజవత్ సక్రు తదితర నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా బాలబాలికల జట్లు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు నిజామాబాద్ జిల్లా బాల బాలికల జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. గంగాధర్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మాణిక్ బండార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 16 సబ్ జూనియర్ ఎంపిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా బాలబాలికల జట్లు ఈనెల 20 నుంచి 23 వరకు వికారాబాద్ లో జరుగుతున్న 34వ సబ్ జూనియర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఎంపికైన క్రీడాకారుల వివరాలు బాలుర జట్టులో బి. దినేష్, ఏ. జహీద్, డి. శ్రీశాంత్, ఎన్. ఆదిత్య, బి. అజయ్, ఎం. విశ్వతేజ, ఈ. ప్రమోద్, బి. అఖిలేష్, బి. రిచిత్ కుమార్, ఎం. నవీన్, టి. ఉజ్వల్, ఈ. ఓంకార్. బాలికల విభాగంలో ఈ. వెన్నెల, ఎమ్. సాన్వి రెడ్డి, ఎమ్. గౌతమి, పాయల్ శర్మ, సి. ఆరాధ్య, జి. శిరీష, వి. యాక్షరీ, ఏ. స్నేహిత, ఎమ్. గీతిక, వై. సాత్విక, జి. హర్షిత, వి. సంజన.

## తిరుపతి కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన మల్యాల తిరుపతి కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. గురువారం తిరుపతి స్వగృహంలో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో తిరుపతి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈసందర్భంగా సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, గత 20 రోజుల క్రితం మల్యాల తిరుపతి అకాల మరణం చెందటంతో వారి కుటుంబం జీవనం ఉపాధిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్ భూకాల సంతోష్, కోశాధికారులు చొప్పరి లక్ష్మీనారాయణ, బొల్లు రవి, డైరెక్టర్లు బత్తిని రాజేష్, ఆకుల శ్రీనివాస్, గోశిక ప్రభాకర్, ఎండి ఇన్నూస్, నందిపాటి రవి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రెడ్డి ఐలయ్య, ఎనగందుల శ్రీనివాస్, కొంగ మల్లేష్, ఆవునూరి రాంబాబు, ఆవునూరి నాగరాజు లు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి, కొమురయ్యలను ఎమ్మెల్సీగా గెలిపించండి

**ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న చిన్నమైల్ అంజిరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని పాటీదర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఉపాధ్యాయ, పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తా అన్న నిరుద్యోగ భృతి రూ. 3వేలు,1 లక్ష ఉద్యోగాలు ఇవ్వకపోగా ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భృతిని 3000 రూపాయల నుంచి 4000 వేల రూపాయలకు పెంచుతామని, 1 లక్ష ఉద్యోగాలను 2 లక్షలకు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ చేయలేదని మండిపడ్డారు. విద్యార్థులకు ఫ్రీ స్కూటిలు ఇస్తా అని ఇవ్వకపోగా, చదువుకునే విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ కూడా అమలు కాక విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, 317 జీవో విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు విసిగిపోయారని, ఇలా పలు రకాల సమస్యలు ఉన్నాయని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నించే గొంతుకలై సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడానికి పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, టీచర్స్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు కొండ ఆశన్న, బిజెపి జిల్లా టీచర్స్ సెల్ కన్వీనర్ రణదీష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-02-2025)MA_times of varha main (13-2).qxd 2/21/2025 7:08 AM Page 4



# ఒకరికొకరు సహకరించుకున్నప్పుడే సామాజిక న్యాయం






## సీనియర్ సివిల్ జడ్జ్, డిఎల్ఎస్ఎస్ సెక్రెటరీ పద్మావతి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

సమాజంలో ఒకరికి మరొకరు పరస్పరం సహకరించుకొని ముందుకు సాగినప్పుడే అందరికీ సామాజిక న్యాయం సాధ్యమవుతుందని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. పద్మావతి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు సేవా తాత్పర్యాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కుల మత లింగ దివ్యాంగ తారతమ్యాలు లేకుండా అందరికీ సమన్యాయం జరగడమే సామాజిక న్యాయమని వారు తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్, స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం, బివి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం డెన్మార్క్ లో 1995లో చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా 2005 నవంబర్ 26న మరల చర్చించడం జరగగా 2009 ఫిబ్రవరి 20వ తేదీ సామాజిక న్యాయం అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. సామాజిక న్యాయం అనేది ఒకరితో సాధ్యమయ్యేది కాదని, ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఎదుటి వారికి సహాయం చేయాలనే ఆలోచనతోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఎదుటివారికి తమకు తోచిన విధంగా నగదురుపైన గాని మాట సహాయంగా ఏ రూపకంగా సహాయం అందించినా సామాజిక న్యాయంగా వర్తిస్తుందని తెలియజేశారు. అనంతరం తాటి వీరేశం గుప్త మాట్లాడుతూ హక్కులు, వారి ఉన్నతి కోసం సామాజిక న్యాయం అంటే పిల్లలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి పిల్లవాడికి సమాజంలో సమన్యాయం చేకూరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు చేయించడం హర్షినియం.. డాక్టర్ ఆకుల విశాల్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగ విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు చేయించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుత తరుణంలో ఆసుపత్రికి హెల్త్ ఆర్థిక ఇబ్బందులు తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ గొప్ప ఆలోచన చేసి నీరామయ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేయడం సంతోషకరమన్నారు. దీనివల్ల ఎంతో పిల్లలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. దివ్యాంగ పిల్లలుగా జన్మించడానికి చాలా రకాల కారణాలు మన చేతులారా మనమే చేసుకోవడం జరుగుతుందన్నారు. అనవసర మత్తు పదార్థాలు ఇలాంటి తీసుకోవడం, అలాగే ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ఉచితంగా అందించే పౌష్టికాహారం తీసుకోవడం పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల బుద్ధిమాంద్యం, మానసిక ఇతరత్రా వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు మూఢనమ్మకాలను విస్మరించినప్పుడు ఇలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. సమాజంలో కుల మత వర్గ దివ్యాంగ వివక్షతలు లేకుండా అందర్నీ సమానంగా చూడడం మొదలు పెట్టినప్పుడే సామాజిక న్యాయం అందరికీ చేకూరుతుందని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పద్మావతి తెలిపారు. ఇప్పటికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హక్కుల గురించి, సామాజిక న్యాయం, పిల్లలకు పెద్దలకు మహిళలకు ఎలాంటి హక్కులు వర్తిస్తాయో గౌరవ న్యాయస్థానం ఏ విధంగా సహకరిస్తుందో ప్రతి గ్రామంలో తెలియపరచడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఒకరికొకరుకు చేదోడు వాదోడుగా ఉంటూ సామాజిక అన్యాయం కోసం పాటుపడాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలకు వికాస్ శకుంతల, ఇతర పిల్లలకు శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యాయమూర్తి పద్మావతి డాక్టర్ ఆకుల విశాల్, నారాయణరెడ్డి రమణారెడ్డి, తాటి వీరేశం, జీవన్ రావు, బాబా గౌడ్, విగ్నేష్ తదితరులను స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రహిల్స్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన వెంకట్ నాయక్ ను అభినందించిన వెంకటేష్ గౌడ్

## కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి... వెంకటేష్ గౌడ్



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ లో జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా గెలుపొందిన వెంకట్ నాయక్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షునుకి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ కమిటీ ని ఏర్పాటుచేసుకుని కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, మహిపాల్ గౌడ్, జి.రామారావు, నరసింహులు, కాంతారావు, బి.చందు, సతీష్, రంజిత్, రమేష్,శ్రీను, ఉరుకుందు, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సర్వే సామర్థవంతంగా నిర్వహించి, ప్రతి వారికి పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు.జిల్లాలోని భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో గురువారం ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వలేదని ఆరోపించారు. పేద రైతులు రాయి రప్పలతో ఉన్న గుట్టలను కష్టపడి సాగులోకి తెచ్చుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, ఇంతవరకు ఆ ఊసే లేదని విమర్శించారు. అటవీ శాఖ అధికారులు సర్వే పారదర్శకంగా నిర్వహించి, పేద ప్రజలకు న్యాయం జరిగేటట్లు కృషి చేయాలని కోరారు. సర్వేలో అక్రమాలు జరిగితే సహించమని, పేద రైతులకు న్యాయం జరిగే వరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు దుర్గం ఓంకార్, కార్యదర్శి దుర్గం రాజేష్, రైతులు మల్లయ్య, బాపు, ముంజం బక్కయ్య, చప్పిడి భీమయ్య, ఇప్ప భీమక్క, జాడి పోశం, దుర్గం భీమయ్య, జాడి దేవక్క లు పాల్గొన్నారు.

# మందుబాబులకు సామాజిక సేవా శిక్ష

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



ఇటీవల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 13 మంది మందుబాబులకు మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో క్లీనింగ్ చేసే సామాజిక సేవా శిక్షను విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని గురువారం కోర్టులో హాజరు పరచగా వారికి మంచిర్యాల ఫస్ట్ అడిషనల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ 13మంది మందు బాబులకు 2 రోజులు మంచిర్యాల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లీనింగ్ పనులు నిర్వహించాల్సిందిగా కమ్యూనిటీ సర్వీసులో శిక్ష విధిస్తూ, తీర్పును వెల్లడించిందని తెలిపారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఓదెల మల్లన్న ను దర్శించుకున్న బండి సదానందం యాదవ్



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని ఓదెల మల్లికార్జున స్వామి వారిని గురువారం పట్టణానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆయనను స్వామి వారి కండువాతో సన్మానించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సి. హెచ్. సింధు శర్మ ఆదేశాల మేరకు ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ అంజయ్య స్పెషల్ పార్టీ సిబ్బంది నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో టీఎస్ 16 యూఏ2283 నంబర్ గల టిప్పర్ ను పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని తదుపరి చర్యల కోసం నవీపేట్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి అప్పగించినట్లు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను విజయవంతం చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని సీఐఎస్ఎఫ్ బ్యారెక్స్ లో ఫిబ్రవరి 22, 23న నిర్వహించూ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు రంగు శ్రీనివాస్ గురువారం ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు హాజరవుతున్నారని, వారికి భోజన వసతిని సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసి, వారిని మరింత ప్రోత్సహించడానికి ఇలాంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

# భద్రత సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలి

## ఎలక్ట్రికల్ డిఎంఎస్ బిశ్వనాథ్ బెహరా

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పని ప్రదేశాలలో సేఫ్టీ మేనేజ్ ప్లాంట్ లో ప్లాన్ లను అనుసరించి గనులు, విభాగాల వారీగా భద్రత సూచనలు పాటిస్తూ, ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలని హైదరాబాద్కు చెందిన సౌత్ సెంట్రల్ జోన్ ఎలక్ట్రికల్ డిఎంఎస్ విశ్వనాథ్ బెహరా సూచించారు. కార్పొరేట్ అంతర్గత భద్రత విభాగం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సింగరేణి ఇల్లందు క్లబ్ లో బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలో జిఎం లకు, ఏరియా సేఫ్టీ అధికారులకు, గుర్తింపు సంఘం నాయకులకు, రీజియన్ పరిధిలోని అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లకు పని ప్రదేశాలలో సేఫ్టీ యొక్క ఆవశ్యత, అమలు పరచడం అనే అంశంపై ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి హైదరాబాద్ సౌత్ సెంట్రల్ జోన్ ఎలక్ట్రికల్ డిఎంఎస్ బిశ్వనాథ్ బెహరా, మెకానికల్ డిడిఎంఎస్ దిలీప్ కుమార్, మైనింగ్ డిడిఎంఎస్ కె ప్రదీప్ కుమార్, సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు హాజరుకాగా, ఏరియా జిఎం జి దేవేందర్ అధ్యక్షత వహించారు. ముందుగా ప్రమాదాలలో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. అనంతరం డిఎంఎస్ బిశ్వనాథ్ బెహరా మాట్లాడుతూ, మన సేఫ్టీ మన బాధ్యత అని, మనతోపాటు మన తోటి కార్మికులకు సైతం రక్షణ పై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఇక్కడ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఆవశ్యత, దానిని అమలుపరచడం గురించి వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి డైరెక్టర్ పిపి కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డిఎంఎస్ విశ్వనాథ్ బెహరా చెప్పిన విధంగా పని ప్రదేశాలలో రక్షణ పాటిస్తూ, సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ అధికారులు ఉద్యోగులకు రక్షణపై అవగాహన కల్పిస్తూ, అందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా మెకానికల్ డిడిఎంఎస్ దిలీప్ కుమార్ ఓసి ప్రమాదాలపై కేస్ స్టడీస్, డంపర్లపై భద్రత లక్షణాలు, మెషనరీలో మెయింటినెన్స్ షెడ్యూల్ లు, డంపర్ లపై బ్రేక్ టెస్టింగ్ షెడ్యూల్ లపై గెజిట్ నోటిఫికేషన్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా డిఎంఎస్ విశ్వనాథ్ బెహరా ఎర్తింగ్ సిస్టం, సీఈఏఆర్ 2023 ,ఎలక్ట్రికల్ కోడ్ మొదలైన వాటిపై గెజిట్ నోటిఫికేషన్ లపై అవగాహన కల్పించారు. మైనింగ్ డిడిఎంఎస్ కే ప్రదీప్ కుమార్ మైనింగ్ విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎం శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం నరేందర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా రక్షణాధికారి రవీందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, అన్ని ఏరియాల రక్షణ అధికారులు, గుర్తింపు సంఘాల నాయకులు, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు ధృవపత్రాలు సమర్పిస్తే కఠిన చర్యలు




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఎవరైనా తప్పుడు ధృవపత్రాలు సమర్పించి, సర్టిఫికెట్లు పొందాలనుకుంటే వారి పైన కఠిన చర్యలు తప్పవని కాసిపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పుడు ధృవపత్రాలతో పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ పొందాలనుకున్న వ్యక్తిపై గురువారం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ మాట్లాడుతూ, కాసీపేట మండలం స్టేషన్ పెద్దనపల్లి గ్రామానికి చెందిన కోవెల శ్రావణ్ తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ చూపించి, పోలీస్ వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు చేసుకోగా, పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు అతనిపై దర్యాప్తు చేసి, చెక్ బౌన్స్ కేసు ఉన్నాయని వివరాలు వెల్లడించి, శ్రావణ్ పైన కేసు నమోదు చేయాలని కాసీపేట పోలీసులకు సూచించగా, శ్రావణ్ పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శుక్రవారం,
21-02-2025



# ఎస్సీ వర్గీకరణలో రేవంత్ రెడ్డి పాత్రేమీ లేదు

- షమీమ్ అఖ్తర్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయలి
- అన్ని వర్గాలకు న్యాయం చేసేలా వర్గీకరణ చేపట్టాలి
- వర్గీకరణ వంకతో జాబు క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు
- దళిత బంధు నిధులను బడ్జెట్ లోపు విడుదల చేయాలి
- దళిత బంధు సాధన సమితి సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి







ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని, సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ అసెంబ్లీలో వర్గీకరణపై తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. దళితుల మధ్య పంచాయతీ పెట్టవద్దని, ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. గురువారం హైదరాబాదులోని తన నివాసంలో జరిగిన దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు మహేష్ కోగిల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. షమీమ్ అఖ్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి, వెంటనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారని, వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారన్నారు. వర్గీకరణ వంకతో జాబు క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దని సూచించారు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్టుగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంకా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారని, దళిత కుటుంబాలకు రూ.10 లక్షలకు బదులు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి కుదేలు చేశారని తెలిపారు. ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిగిలిన 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను విడుదల చేయాలని సవాలు చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలని అన్నారు. ఎస్సీలకు బడ్జెట్ లో రూ. 33 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.9,800 కోట్లే ఖర్చు చేశారని ఎండగట్టారు. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదని, మానవత్వం లేదని విమర్శించారు. కేసీఆర్ ఆలోచన పెద్దగా ఉండేదని, చిన్నవాళ్లపై చూపు ఉండేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నదని, చూపు పెద్దవాళ్లపైనే ఉందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదని, అంబేద్కర్ తో పాటు, ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు మంత్రివర్గం మొత్తం వెళ్లి పూలదండలు వేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి తాము అంబేద్కర్ ను గౌరవించుకుంటామని తేల్చిచెప్పారు. అంబేద్కర్ ను గౌరవించని ముఖ్యమంత్రి మన ఆకలిని అర్థం చేసుకుంటారా ప్రశ్నించారు. అట్టడుగు వర్గాల వారిని వేలు పట్టుకొని ముందుకు నడిపించాలన్నది కేసీఆర్ ఆలోచన అని, పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని కేసీఆర్ ఎప్పుడూ అంటుంటారని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు ఆత్మబంధువు అంబేద్కర్ అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైందని, అంబేద్కర్ పై ప్రేమను ప్రదర్శించడానికి 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. రెండు మూడేళ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వస్తుందని, దళితులకు మంచి రోజులు వస్తాయని స్పష్టం చేశారు. దళితులను ధనవంతులను చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్ దళిత బంధును ప్రవేశపెట్టారని, ఎన్నికల కోసం కాకుండా రానున్న తరాల కోసం కేసీఆర్ ఆలోచిస్తారని తెలిపారు. మరోవైపు, అట్టడుగు వర్గాలకు సరైన మార్గం చూపాలన్నదే కేసీఆర్ ఆలోచన విధానమని, దళితుల్లో పేదరికాన్ని పారద్రోలడానికి కేసీఆర్ ఆనాడు సంకల్పించారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఇవ్వాలన్న విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని, అంత ధైర్యంగా నిర్ణయం తీసుకున్న సాహసోపేత నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. దళితుల కోసం రూ.57 వేల కోట్లు ఖర్చు చేయాలని కేసీఆర్ భావించారని, కేసీఆర్ ఆలోచన అమలైతే దళిత కుటుంబాల్లో దరిద్రం ఉంటుందా అని అడిగారు. దళిత బంధును అమలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ దళితులను మోసం చేస్తూనే ఉందని విమర్శించారు. దళిత బంధు సాధన సమితి ఉద్యమానికి అండగా ఉన్నందుకు ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, చిటిమల్ల సమ్మయ్య, మడికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం విజయవంతం చేయండి



కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలోని చెన్నూరు పట్టణంలో నిర్వహించు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ గురువారం పట్టణంలో పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 21న చెన్నూరు పట్టణంలోని ఎంఆర్ఆర్ గార్డెన్స్ లో చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సి అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. పట్టణ పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు,బూత్ ఇంఛార్జ్లు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. బూత్ ఇంచార్జ్ లు ఈ కార్యక్రమానికి పట్టభద్రులను తీసుకురావాలని సూచించారు.

## పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుంది

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆధార్ వెరిఫికేషన్లో ఓటిపి ప్రక్రియలో సర్వర్ డౌన్ ఉన్న కారణంగా పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని, ప్రస్తుతం సర్వర్ రిస్టోర్ ప్లానింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం వివరాల ప్రకారం రైతుల నుండి పత్తి కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి టోకెన్ పద్ధతిన పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు. కౌలు రైతుల సంక్షేమంలో భాగంగా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల గనిగా శాంతిఖని గని కార్మికులకు అండగా ఐఎన్టియుసి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని శాంతిఖని గని అశాంతి గనిగా మారిపోయి, కార్మికుల సమస్యల నిలియంగా మారిందని ఐఎన్టీయూసీ నాయకులు ఆరోపించారు. గురువారం యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు బాయి బాట కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, మొన్నటికి మొన్న ఉద్యోగంలో చేరిన కార్మికులు కొంతమంది ఒక గ్రూపుగా ఏర్పడి, శాంతిఖని గనిని శాసిస్తున్నారని, వారు చెప్పిన వారికే తేలికపాటి పనులు చెప్పడం, రెస్టులు ఇవ్వడం, లీవులు ఇవ్వడం జరుగుతుందని ఆరోపించారు. వారికి కొంతమంది సూపర్వైజర్లు అనుకూలంగా మారి, కార్మికులను బెదిరించి, వారి చేత మందు, మాంసము డబ్బులను ఇప్పించడం చేస్తున్నారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా యాక్టింగ్ చేస్తున్న వారిని పక్కన పెట్టి, మొన్నటికీ మొన్న ఉద్యోగంలో చేరిన వారే సర్ఫేస్లో పర్మనెంట్ ఉద్యోగం సాధించడం, మిగతావారు భయం భయంగా పనిచేసుకునే పరిస్థితి శాంతిఖనిలో నెలకొన్నదని తెలిపారు. సింగరేణిలోని అన్ని గనులలో ఒక విధానాన్ని పాటిస్తే, శాంతిఖనిలో మాత్రం అధికారులు తమ సొంత ఎజెండాను అమలుపరుస్తూ, తమకు నచ్చిన వారిని అందలమెక్కిస్తూ, నచ్చని వారిని తుంగలో తొక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. బెల్ట్ క్లీనింగ్ కు సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా డిజిగ్నేషన్తో సంబంధం లేకుండా 34 మందిని వేయడంతో వారిలో సీనియర్ కార్మికులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, జూనియర్లు మాత్రం సర్ఫేసులో తేలికపాటి పనులకు వెళ్తున్నారని, దీనివలన సంవత్సరాల తరబడి చేసిన యాక్టింగ్ లకు అర్థం లేకుండా పోతున్నదని సీనియర్లకు న్యాయబద్ధంగా వచ్చే అవకాశాలను ఇవ్వాలని వారు కోరారు. గని అధికారులకు అన్ని విషయాలు తెలిసినా తెలియనట్టుగా ఉంటూ, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది సూపర్వైజర్లు వారి ఏజెంట్లని పెట్టుకుని, కార్మికులపై ప్రతాపాన్ని చూపిస్తున్నారని, ఎదురు చెప్పిన వారికి అధిక పని భారంతో ప్రత్యక్ష నరకం చూపిస్తున్నారని , డ్యూటీ టైమింగ్స్ అయిపోయినప్పటికీ పనిచేయవలసిందేనని హుకుం జారీ చేస్తూ, మానసిక, శారీరక వేదనకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఎవరు అధైర్యపడవద్దని, కార్మిక సమస్యలను తక్షణం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని, ఏరియా మేనేజ్మెంట్ దృష్టికి సైతం తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ జెండా ఎప్పటికీ ఉంటుందని, ఎవరు ఎవరికి భయపడవలసిన అవసరం లేదని కార్మికులకు ధైర్యం చెప్పారు. ఇంత జరుగుతున్నా గుర్తింపు సంఘమైన ఏఐటియుసి చోద్యం చూస్తూ ఉండిపోవడం దారుణమని విమర్శించారు. అనంతరం గని ఇంచార్జ్ మేనేజర్ ని కలిసి, కార్మికుల సమస్యలను వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చకపోతే ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, ఒకవైపు సింగరేణి సిఎండి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణిని దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రయత్నిస్తూ, రక్షణ, ఉత్పత్తిలో సింగరేణి అగ్రభాగాన ఉండేలా తాపత్రయపడుతుంటే, ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతున్నదని, ఒకరిద్దరు సూపర్వైజర్ల కారణంగా మొత్తం గనికే చెడ్డ పేరు వస్తుందని వివరించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, కార్మికుల ఇబ్బందులను సమస్యలను గని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో కేంద్ర కమిటీ జాయింట్ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కేంద్ర కమిటీ కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్, ఏరియా కార్యదర్శులు కే ఓదెలు, దొరిశెట్టి చంద్రశేఖర్, గని అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అనిల్, నాయకులు దేవ రమేష్, సదానందం,కనకయ్య, పి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## స్వామి వారి కొండపైకి ఆటో అనుమతి

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం: కృతజ్ఞత సభ

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి



శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపైకి ఆటోల ప్రయాణం పై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు కృషి చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ ఐలయ్య చిత్రపటానికి ఆటో వర్కర్స్ యూనియన్ పాలాభిషేకం చేసి కృతజ్ఞత సభను గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే బీర్ల ఎల్లయ్య చేసిన కృషితో సుమారు 300 మంది ఆటోలు నడిపి జీవనోపాధి గడుపుతున్న కుటుంబాలకు ఆరాధ్య దేవుడయ్యాడని రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వందలాది మంది ఆటో డ్రైవర్లతో కృతజ్ఞత సభ నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొండపైకి ఆటోల ప్రయాణాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సుమారు 300 పైగా ఆటో కుటుంబాలు రోడ్డున పడటమే గాక సంవత్సరకాలం పాటు ధర్నాలు రాస్తారోకోలు చేసిన కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటోలను యాదగిరిగుట్ట కొండపైకి అనుమతించడం తో తామందరము కుటుంబాల సమేతంగా ఎమ్మెల్యే బీర్ ఐలయ్య కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆటోలు అనుమతి పొంది సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా కృతజ్ఞతలతో ఆటో కార్మికులు ఎమ్మెల్యేకు సన్మాన సభను ఏర్పాటు చేశారన్నారు. ఎక్కడితే తే డొక్కాడే ఆటో కార్మికులకు అండగా ఆలేరు ఎమ్మెల్యే నిలవడంతో వారదరు సంతోషం వ్యక్తం చేశారు. తామందరము కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సర్పంచ్ల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులు కొండపైకి ఆటోలు నడపడానికి ప్రభుత్వం రోజుకు ఒక ఆటో నుండి 50 రూపాయలను వసూలు చేస్తుందనీ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లి మినహాయింపు ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆటో కార్మికులు ఇన్సూరెన్స్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో తానే స్వయంగా ఆటో డ్రైవర్ల అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. 300 పైగా కుటుంబాలకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం త్వరలోనే కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## యంచ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి

10 మంది పేకాటరాయుళ్ళు, 9 సెల్ ఫోన్లు, 11 ద్విచక్ర వాహనాలు, రూ. 47,720 నగదు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యంచా గ్రామ శివారులో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ బృందం దాడి నిర్వహించింది. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు చట్టవిరుద్ధంగా జరుగుతున్న కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ బృందం ముమ్మరంగా దాడులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య తోపాటు స్పెషల్ పార్టీ సిబ్బంది చేపట్టిన దాడిలో భాగంగా యంచ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 10 మందిని, వారి వద్ద నుంచి 9 సెల్ ఫోన్‌లను, 11 ద్విచక్ర వాహనాలతో పాటు రూ. 47, 720 ల నగదును స్వాధీనం చేసుకున్నారు. నవీపేట్ పోలీస్ లో వీరిని అప్పగించారు.



## ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్, మార్కెట్ ఫీ చెల్లింపు

జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆర్థిక సంవత్సరం 2023-24 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్, 1 శాతం మార్కెట్ ఫీ చెల్లించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్ అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ మాట్లాడుతూ, డిఆర్డిఏ కు 1 కోటి 98 లక్షల 1 వేయి రూపాయలు, డిసిఓ కు 78 లక్షల 45 వేల రూపాయలు, డిసిఎంఎస్ కు 2 కోట్ల 4 లక్షల 8 వేల రూపాయలు, మెప్మాకు 9 లక్షల 61 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని వివరించారు. మార్కెటింగ్ శాఖ వారికి 1 శాతం మార్కెట్ ఫీ 4 కోట్ల 74 లక్షల 29 వేల 282 రూపాయలు అందించడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనలకు లోబడి రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

## ఎడపల్లిలో బైక్ చోరీ...

వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్ ను ఎత్తుకెళ్లారు. వివరాలిలా ఉన్నాయి...గ్రామానికి చెందిన గుమ్ముల గంగాధర్ అనే వ్యక్తికి చెందిన ఏపీ25 పి 0352 నెంబరు గల హీరోహొండా స్ప్లెండర్ బైక్ ను వీర హనుమాన్ ఆలయం వద్ద పార్క్ చేసి ఉంచాడు. ఈక్రమంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ బైక్ ను దొంగిలించుకొని వెళ్ళారు. గురువారం ఉదయం ఇంటి బయటకి వచ్చి చూడగా బైక్ లేకపోవడంతో ఆందోళన చెందిన గుమ్ముల గంగాధర్ స్థానికులకు సమాచారం అందించారు. అలాగే బాధితుడు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

TIMES OF VARTHA (21-02-2025)MA_times of varha main (13-2).qxd 2/21/2025 7:08 AM Page 6



# నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఐబి చౌరస్తాలో కొనసాగుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్య మెరుగుపరిచే ఆలోచనతో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కొరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజాపాలన సేవా కేంద్రాలు, కార్యాలయ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇసుక రీచ్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పదు :తేజస్ నంద లాల్ పవర్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి పోతరాజు వెంకన్న



ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవార్ , జిల్లా ఎస్పీ , సూర్యాపేటగార్లు సంయుక్తంగా జాజిరెడ్డిగూడెం మూసి వాగులోని ఇసుక రీచ్‌ను తుంగగూడెం మన ఇసుక మన వాహం స్యాండ్ రీచ్ లను తనిఖీ చేయనైనది. మూసి వాగులోని ఇసుకను మంజూరి చేసిన ప్రాజెక్టులకు సక్రమంగా వెళుతుందా జిపిఎస్ ద్వార పరిశీలించాలి, ఇట్టి విషయంలో జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ను సంబంధిత తహశీల్ ఆఫీస్ మరియు మైనింగ్ ఆఫీస్ లో ప్రత్యేకంగా పర్యవేక్షించాలి ఇసుక ను రీచ్ నుండి పంపే సమయంలో సీసీ కెమెరాల ముందు, చేయాలి, వెళ్ళేటప్పుడు రిజిస్టరులో టైం , డేట్ , వెహికల్ నంబర్, మొదలైన వివరాలు పోలీస్ మరియు రెవిన్యూ , మైనింగ్ శాఖలు తనిఖీలు చేయాలి. రీచ్ లలో హై రిసల్యూషన్ సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వం అనుమతులు ఉన్నా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు ఇసుకను తీసుకువెళ్లాలి. ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే వెంటనే వారి వాహనాలను సీజ్ చేసి వాహనం యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారికి ఆదేశించి యున్నారు. స్యాండ్ టాక్సీ కి సంబంధించి తప్పనిసరిగా జిపిఎస్ ట్రాకింగ్ ఉండాలి, ఇట్టి వాహనాలను తప్పని సరిగా పోలీస్ శాఖ వారు తనిఖీ చేయాలి, తుంగగూడెం లోని సాండ్ టాక్సీ దగ్గర దారి కొరకు ప్రతిపాదనలు సమర్పించాలి. దీనిలో సూర్యాపేట మైనింగ్ శాఖ , టీఎస్, ఎండిసి శాఖల అధికారులు, సీఐ, ఎస్సై, తహశీల్దారు, ఆర్ఐ , సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా కోశాధికారి కూచివుడి రవి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రతి రైతుకు రైతు భరోసా వక్కాగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రరైతు సంఘం జిల్లా కోశాధికారి కూచివుడి రవి డిమాండ్ చేశారు. బుధవారం చింతకాని మండలం వందనం గ్రామంలో రైతు సంఘం శాఖ సమావేశం ఆవుల మంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూచివుడి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి ధరలు వతనమై రైతులు తీవ్ర ఆందోళనకు గురువు తున్నారన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతు వద్ద ఉన్నవుడు ఒక ధర, రైతు చేయి చాటగానే వ్యవసాయ ఉత్పత్తులకు ఎలా చెక్కులు వస్తున్నాయని ప్రశ్నించారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. మిర్చి ధర క్వింటాకు రూ.26 వేల మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరారు. రైతురుణమాఫీ పూర్తి చేయాలని, రైతు భరోసా షరతులు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం నూతన గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాడు. నూతన శాఖ అధ్యక్షుడుగా ఆవుల హరీష్, ప్రధానకార్యదర్శిగా వుల పిచ్చయ్య పాటు మరో 8 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ శాఖ కార్యదర్శి ఆవుల మంగయ్య, సహాయ కార్యదర్శి నుంకు కృష్ణారెడ్డి, నాయకులు అమరవుడి వెంకన్న, వుల్లయ్య, ఎన్కెపాపా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి




టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూరు

భిక్కనుర్ మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు ను గురు వారం పోలీస్ స్టేషన్లో ఎస్సైకి శాలువతో ఘనంగా భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉ పాధ్యక్షులు బైండ్ల భూపతి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు. సన్మానించిన బైండ్ల భూపతికి ఎస్సై ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ప్రతినిధులు గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బాన్సువాడ మండలంలలోని హన్మాజీపేట్ గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆదేశాలు ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల అధ్యక్షులు మంత్రి గణేష్ , యువజన కాంగ్రెస్ బాన్సువాడ మండల అధ్యక్షులు భాను గౌడ్గ్రామ, అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, బోనాల సాయిలు, వెంకటరెడ్డి, వెంకగౌడ్, సంజీవులు, అక్బర్,రఫిక్, గ్రామ యువజన అధ్యక్షుల సునీల్, సతీష్, పర్శ కృష్ణ, తుకారాం ,మడ సాయిలు,తదితరులు, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసరుల్లాబాద్ మండలం మైలారం గ్రామస్తులు గొండ్ల అనసూయ - గోండ్ల గంగారాంల కుమారుడు శంకర్ (జగన్) వివాహానికి గురువారం హాజరై నూతన వధూవరులు శంకర్ - అంకిత లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ,రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .పోచారం వెంట నసరుల్లాబాద్ మండల ప్రజాప్రతినిధులు ,నాయకులు, పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**జ్యోతిబా పూలే పాఠశాలలో రాత్రి బస చేసిన కలెక్టర్**

**ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (బోధన్)/ఎడపల్లి

బోధన్ పట్టణంలో కొనసాగుతున్న ఎడపల్లి మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ పాఠశాలలో కలెక్టర్ గురువారం రాత్రి బస చేశారు. పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసాగుతుండడాన్ని గమనించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ జైపాల్ ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ భేటీ అయ్యారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, ఇతర వసతులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన జరిపారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ విఠల్ తదితరులు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లాలో లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పి ంచిన ఎల్ఆర్ఎస్-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళిక అధికారులు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 28 లోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీలలో 39 వేల 512 దరఖాస్తులు రాగా 9 వేల 500 నిషేధిత భూములుగా గుర్తిం చడం జరిగిందని, ప్రాథమిక స్థాయిలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ పరిధిలో 7 వేల 444 దరఖాస్తులు ఉన్నాయని, 2వ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగం పరిధిలో 3 వేల 790 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. అందులో 3 వేల 745 ఆమోదించబడగా, 130 మంది లబ్దిదారులు రుసుము చెల్లించడం జరిగిందని, 3 వేల 615 మంది చెల్లించవలసి ఉ ందన్నారు. మాసాంతంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శివ స్వాముల పడిపూజలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పాత బాన్సువాడ లో చింతల గంగాధర్ శివ స్వామి నిర్వహించిన శివ స్వాముల పడిపూజ, అన్నదానం కార్యక్రమంలో పాల్గొనిలి స్వాముల ఆశీర్వాదం తీసుకున్న అల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు నేరె నర్సిములు, బంగారు మైషయ్య, గైని రవి, మన్నె చిన్న సాయిలు, కొత్తబాద్ సాయిలు, డాక్టర్ సాయిలు,పోతురాజు సాయిలు మల్లూరు సాయిలు గౌడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## అదృశ్యమైన యువకుడు ఆచూకీ లభ్యం...

**యువకుడుని తల్లికి అప్పగించిన పోలీసులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మొగుల రమేష్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల ఇంటి నుండి వెళ్ళిపోయాడు.కొడుకు కపించడం లేదని అతని తల్లి ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిందని ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. అదృశ్యం కేసు నమోదు చేయగా గురువారం ఠాణాకలాన్ గ్రామ శివారులోని మహాలక్ష్మి మందిరం వద్ద రమేష్ ఉన్నాడని స్థానికులు తెలుపగ వెంటనే ఠాణాకలాన్ వెళ్లి అతనిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి రమేష్ ను తల్లికి అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## సాధారణ కార్యకర్తకు ఢిల్లీ సీఎంగా ఎంపిక చేయడం హర్షణీయం..

**గుడుగుట్ల శ్రీనివాస్... ఆమె ఎంపిక వారసత్వం కాదు, జవసత్వం !..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



ఏబీవీపీ విద్యార్థి రాజకీయాల నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం దాకా! (రేఖా గుప్తా) మరో పేరు రేఖా రాణి ఆమె ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా రేపు మధ్యాహ్నం ప్రమాణం చేయబోతోంది. ఆమె పేరును బీజేపీ హైకమాండ్ ఖరారు చేసింది. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...సీఎం పోస్టుకు వ్యూహంలో కొన్ని విశేషాలు ఉ న్నాయి.యాభై ఏళ్ల వయస్సున్న ఆమె తొలిసారి ఎమ్మెలే షాలిమార్ బాగ్ నుంచి ఎన్నికైంది మొన్నటి ఎన్నికల్లో..! అంతకుముందు రాజకీయ అనుభవం లేదా అంటే. ఉంది! ఆమె పొలిటికల్ కెరీర్ విద్యార్థి రాజకీయాల నుంచి ప్రారంభమైంది.ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనియన్ (డి యు ఎస్ యు )సెక్రెటరీగా, అధ్యక్షురాలిగా కూడా చేసింది ఏబీవీపీ ఫుల్ టైమ్ కార్యకర్త. న్యాయవిద్య చదువుకుంది తరువాత ఢిల్లీలో రెండు సార్లు కౌన్సిలర్ తరువాత మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు పార్టీ ఢిల్లీ విభాగం ప్రధాన కార్యదర్శి కూడా ఒకసారి ఢిల్లీ మేయర్ అభ్యర్థిగానూపోటీపడింది.ఇప్పుడు ఈమె ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రి గతంలో షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్, అతిషి ఇప్పుడు రేఖా గుప్తా బీజేపీ తరఫున రెండో మహిళా ముఖ్యమంత్రి.స్వస్థలం హర్యానాలోని జింద్ జిల్లా, జులానా సబ్ డివిజన్ నందిగఢ్ ఊరు తండ్రి జైట్కు భగవాన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ తను ఢిల్లీకి బదిలీ కాగా, కుటుంబం మొత్తం ఢిల్లీకి షిఫ్ట్ అయ్యింది ఆ కుటుంబానిది రాజకీయ కుటుంబం కాదు.ఆమె కుటుంబసభ్యులు జులానాలో ధాన్యం మార్కెట్‌లో చిన్న వ్యాపారం. అడితీదార్లు భర్త మనీష్ గుప్తా ఢిల్లీలోనే స్పేర్ పార్ట్స్ వ్యాపారం తను రాజకీయాల్లో లేడు భార్యకు బలమైన మద్దతుదారు కుమార్తె హర్షిత కూడా తండ్రికి వ్యాపారంలో సాయం చేస్తుంటుంది ఇదీ ఆమె కుటుంబ నేపథ్యం అని పత్రిక ప్రకటనలో తెలిపారు.

TIMES OF VARTHA (21-02-2025)MA_times of varha main (13-2).qxd 2/21/2025 7:08 AM Page 7



# రాష్ట్రంలో దోపిడి రాజ్యం కొనసాగుతుంది

- మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే విజయం
- 14 నెలల కాంగ్రెస్ పాలనపట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- ఎమ్మెల్సీ అభ్యర్థులను బరిలో దింపకుండా తెర వెనుక రాజకీయాల?
- ఉద్యోగుల సమస్యలపై పోరాడే గొంతుక సర్వోత్తమ రెడ్డి ఆశీర్వదించండి
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కెసిఆర్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం కావడంతో అన్ని వర్గాల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను కూడగట్టుకుందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో రాష్ట్రంలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టే స్థితిలో లేరని. తెర వెనుక రాజకీయాలు చేయడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. భవిష్యత్తులో మూడుకి మూడు ఎమ్మెల్సీలను తమ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తపరిచారు. రాష్ట్రంలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా కేంద్రంలోని స్థానిక వివేరాహెూటల్లో ఉమ్మడి నల్లగొండ వరంగల్, ఖమ్మం, జిల్లాల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి తో కలిసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు బొంద పెట్టారని, ఒక్క పార్లమెంట్ సీటును కూడా బి ఆర్ ఎస్ అభ్యర్థి విజయం సాధించ లేకపోయిందని, జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే పరిస్థితిలో లేదని కేంద్ర సహాయ మంత్రి నిశితంగా విమర్శించారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను తీర్చడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగులు,వారి సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ సమక్షంలో అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానాలు చేశారని, అధికారం చేపట్టగానే వారి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని. వారికి న్యాయబందంగా చెల్లించాల్సిన డి ఏ చెల్లించడంలో ఘోరంగా విభ్రమైందని కిషన్ రెడ్డి దియబెట్టారు., రెండు పార్టీలు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పోటీ చేయడానికి కూడా కాంగ్రెస్, టిఆర్ఎస్ లు ధైర్యం చేయలేకపోయారని నిశితంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో మధ్య తరగతికి గత 60 సంవత్సరాల నుండి అమల్లో ఉన్న రెండున్నర లక్షల ఇన్కం టాక్స్ మీనాయింపు 12 లక్షలకు పెంచడం జరిగిందని మధ్యతరగతి పేదలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు గ్యారెంటీల కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందన్నారు. నిరుద్యోగ భృతి, ఇస్తామని నిరుద్యోగులను ఆశ పెట్టి జైకొట్టించుకొని లబ్ధి పొందిందని అన్నారు. వాస్తవికంగా నిరుద్యోగ యువత స్థితిగతులను తెలుసుకునేందుకు హైదరాబాద్ లోని లైబ్రరీకి రాహుల్ గాంధీ సందర్శించాలని కిషన్ రెడ్డి. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారని 3 17 జీవో ద్వారా ఉద్యోగులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులు తిట్టుకునే భాషలో ప్రజల నవ్వు కుంటున్నారని ప్రజాస్వామ్యంలో ఇలాంటిది ఎన్నడు చూడలేదని అన్నారు. పిఆర్సి కమిటీ 10 సంవత్సరాలకు ఒకసారి సవరణ కమిటీ నివేదిక ఇవాల్సి ఉండగా ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయలేదని ప్రభుత్వ ఉద్యోగులకు తీరని అన్యాయం చేశారని గుర్తు చేశారు. వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు వారి గొంతుక అవతారని మేధావులు ఉద్యోగులు బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. అధికారం ఉన్న లేకున్నా ఉద్యోగుల పక్షాన బిజెపి పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల బెనిఫిట్స్ అందిస్తుందని సమర్థవంతంగా పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో పదవి విరమణ పెన్షన్లు బెనిఫిట్స్ అందే పరిస్థితి లేదని రిటైర్మెంట్ చేసిన ఖాళీలను భర్తీ చేయించడం లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగుల తోపాటు అన్ని వర్గాలను ప్రజలను అమలు కాని హామీలు ఇచ్చి మోసగించిందని అన్నారు. విద్యావంతులు, మేధావులు విద్యార్థులు ఉద్యోగస్తులు, సమస్యల పరిష్కారానికి గొంతుకైనా సర్వోత్తమ రెడ్డిని ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉటుకూరి అశోక్ గౌడ్ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కాసం వెంకటేశ్వర్లు, పాశం భాస్కర్, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, పడమటి జగన్ మోహన్ రెడ్డి రత్నపురం బలరాం, చంద మహేందర్ గుప్తా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజక వర్గంలోని పలు మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పై ముఖ్య నాయకుల సమావేశాలలో పాల్గొన్న అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,నిజామాబాద్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్రెడ్డి. నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్,కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా బాన్సువాడ నియోజక వర్గంలో బాన్సువాడ పట్టణం, బిర్కూరు, కోటగిరి, పోతంగల్,వర్ని మండలాలలో ముఖ్య నాయకులతో సమావేశమై అన్ని గ్రామాలలోని ప్రతి ఒక్క ఓటరుని కలిసి ఈనెల 27 న జరగనున్న ఎన్నికలలో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓట్లు పడి భారీ మెజారిటీ వచ్చే విధంగా ప్రచారం చెయ్యాలని సలహాలు,సూచనలు తెలియజేసారు.ఈ సమావేశంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## రైతు భరోసా వక్కాగా అమలు చేయాలి

**రైతు సంఘం జిల్లా కోశాధికారి కూచివుడి రవి .**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రతి రైతుకు రైతు భరోసా వక్కాగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రరైతు సంఘం జిల్లా కోశాధికారి కూచివుడి రవి డిమాండ్ చేశారు. బుధవారం చింతకాని మండలం వందనం గ్రామంలో రైతు సంఘం శాఖ సమావేశం ఆవుల మంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూచివుడి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి ధరలు వతనమై రైతులు తీవ్ర ఆందోళనకు గురువు తున్నారన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతు వద్ద ఉన్నవుడు ఒక ధర, రైతు చేయి చాటగానే వ్యవసాయ ఉత్పత్తులకు ఎలా చెక్కులు వస్తున్నాయని ప్రశ్నించారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. మిర్చి ధర క్వింటాకు రూ.26 వేల మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరారు. రైతురుణమాఫీ పూర్తి చేయాలని, రైతు భరోసా షరతులు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం నూతన గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాడు. నూతన శాఖ అధ్యక్షుడుగా ఆవుల హరీష్, ప్రధానకార్యదర్శిగా వుల పిచ్చయ్య పాటు మరో 8 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ శాఖ కార్యదర్శి ఆవుల మంగయ్య, సహాయ కార్యదర్శి నుంకు కృష్ణారెడ్డి, నాయకులు అమరవుడి వెంకన్న, వుల్లయ్య, ఎన్కెపాపా తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య యత్నం చికిత్స పొందుతూ మృతి..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో గతఆరు రోజుల క్రితం ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఆరురోజులుగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మిద్దె సాయి నాథ్ (30) మూడు నెలల క్రితం మల్కాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి ని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. మూడు నెలలుగా సాపిగా సాగుతున్న సంసారం లో భార్య మామ విభేదాలు మొదలయ్యాయి. మనస్థాపం చెందిన మిద్దెసాయినాథ్ అనే వ్యక్తి గత ఆరురోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. విషయాన్ని గమనించిన కుటుంబి కులు అతనిని నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. ఆరు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడని వారు తెలిపారు. మృతుడు తల్లి మిద్దె సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## హైడ్రాను రద్దు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. 'మీరు ప్రతిసారీ ఇలాగే చెబుతున్నారు. మళ్లీ అదే తప్పు చేస్తున్నారు. హైకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను లెక్కచేయకుండా వ్యవహరిస్తే హైడ్రాను రద్దు చేస్తాం'అని వ్యాఖ్యానించింది. గతంలో ఇచ్చిన యథాతథ స్థితి ఆదేశాలను పొడిగించింది. తదుపరి విచారణ మార్చి 5కు వాయిదా వేసింది. కాగా, హైడ్రా స్టాండింగ్ కౌన్సెల్గా కౌటూరి పవన్కుమార్ను ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు

## జగన్ కోసం కృష్ణార్పణం

(మొదటి పేజీ తరువాయి)..

నిర్వహణ లేకపోవడం వల్ల సమస్యలకు గురైందని మంత్రి వెల్లడించారు. వారు వైఫల్యాన్ని ఒప్పుకోరు : బీఆర్ఎస్ ప్రభుత్వం 'కాళేశ్వరం హృదయం'గా పేర్కొన్న మేడిగడ్డ బ్యారేజ్ వారి స్వంత పాలనలోనే కూలిపోయిందని, అలాంటి వైఫల్యాన్ని ఒప్పుకోకుండా, మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలు ఒకే ఒక స్తంభం కూలిపోయిందని నిర్లజ్జగా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అధిక వడ్డీలతో తెచ్చిన అప్పులు తెలంగాణపై భారీ ఆర్థిక భారంగా మారాయని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. దేవాదుల, కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, కోయల్ సాగర్, ఎస్ఎల్బీసీ, డిండి వంటి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయ్యలేక పోయారో బిఆర్ఎస్ నేతలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.

## తెలంగాణలో విద్యకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)..

అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. "మీరు బిల్లు చెల్లించాలి, కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు" అనే తరహాలో యూజీసీ కొత్త నిబంధనలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతో పాటు నిర్వహించాలని మాత్రమే కేంద్రం భావిస్తోందని విమర్శించారు. వైస్ ఛాన్సలర్ల నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు కీలకమైన నిర్ణయాల్లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను తొలగిస్తున్నారనీ, ఇది ఇలాగే కొనసాగితే అవి నిధులను సమకూర్చడం వరకే పరిమితమ వుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. "దేశంలో విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేం. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలి. సహకారం అంటే బలవంతం కాదు సంప్రదింపులు అని అర్థం, కేంద్రం నిజంగా సహకార సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే రాష్ట్రాలతో చర్చించాలి. వాటి స్వయం ప్రతిపత్తిపై అత్యున్నత న్యాయస్థానం రాజస్థాన్ వర్సెస్ భారతీయ యూనియన్ కేసులో 'భారతదేశం ఒక సమాఖ్య రాజ్యాంగంగా ఉంది" అని పేర్కొన్న అంశాన్ని భట్టి ఈ సందర్భంగా వివరించారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో 'సమాఖ్య వ్యవస్థ భారత రాజ్యాంగంలోని ప్రామాణిక లక్షణం' అని పేర్కొన్న సందర్భాన్నీ ఆయన ఉదహరించారు.

## పల్లె ప్రజలతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి

**అక్కడికక్కడే సమస్యల పరిష్కారాన్ని కృషి**

**యాదాద్రి జిల్లా చరిత్రలో పల్లె బాట పట్టిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**కలెక్టర్ కృషిని చూసి జేజేలు పలుకుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా చరిత్రలో జిల్లా కలెక్టర్ పల్లె బాట పట్టి, స్థానిక సమస్యలను ముఖాముఖిగా తెలుసుకుంటూ , అక్కడికక్కడే ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగిపోవడం పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేపట్టిన సాహసోపేత పల్లె పాటను చూసి ప్రజలు జేజేలు పలుకుతున్నారు.పల్లె బాటలో భాగంగా జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని మారుమూల గ్రామాలలో ఉదయమే జిల్లా యంత్రాంగాన్ని వెంట తీసుకొని తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం బొమ్మల రామారం మండలం,యావాపూర్ తండా, తుర్కపల్లి మండలం మాదాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తరిగి నిర్వహించారు. స్వయంగా ప్రజల ఇంటి వద్దకే వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టుతమని తెలిపారు. యావాపూర్ తండలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్( స్థానికసంస్థలు) ,జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో ఉదయం 6.30 గంటలకె గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజలు కూరగాయలు, ఆకు కూరలు పండించడం జరుగుచున్నదన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆర్గానిక్ పంటలు పండించాలని కోరారు. ఆర్గానిక్ శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి తో మాట్లాడి రైతులకు సూచనలు , సలహాలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సింగిల్ ఫేస్ సమస్యను పరిష్కరించాలని కోరగా, వెనువంటేనే విద్యుత్ శాఖ ఎస్ఇ తో మాట్లాడి సత్వరమే 25KV ట్రాన్స్ఫర్మ్ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టర్ ట్రాన్సఫార్మర్ గద్దె ఈ రోజేకట్టే విధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో లారీల నుండి వీపరీతమైన దుమ్ము తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ తో విన్నవించుకోవడంతో వెను వెంటనే కాజీపేట నుండి తుముకుంట రోడ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ ని ఆదేశించారు. గ్రామములో నివసిస్తున్న పానుగంటి రాజు నాయక్ భూసమస్య నేను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ తో కోరారు. గ్రామంలో విద్యార్థుల కోసం పాఠశాల ఉంటే దానిని మూసివేయడం జరిగిందని తెలుపగా ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్ లో చేర్పించండి అని చెప్పి , వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాల కు టీచర్స్ అలాట్ చేస్తామని గ్రామ ప్రజలకు కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని వారందరూ తీర్మానం చేసి ప్రభుత్వ పాఠశాలలో వారి పిల్లలను చేర్చే విధముగా చూడాలని కోరారు. తదుపరి వీధులలో హైమాస్ట్ లైట్స్ లు పనిచేసే విధంగా చూడాలని డిపిఓ, పంచాయతి సెక్రటరీ, చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. గ్రామములో నల్ల కనెక్షన్ లేని ఇండ్లకు వెంటనే నల్ల కనెక్షన్ లు ఇవ్వాలని RWS ఏఈకి ఆదేశించారు. గ్రామంలో ఏ రోజుకి ఆ రోజు శానిటేషన్ తప్ప కుండా చేయాలనీ ఎంపిఓ లకు ఆదేశించారు.గ్రామములో సీనియర్ సిటిజన్ సాలమ్మా కోడలుతో కలెక్టర్ మాట్లాడుతూ తన అత్త సమస్య పరిష్కారం చేసి అన్ని వసతులు చూసుకోమని ఒక బెడ్ ఏర్పాటు చేయాలని, సక్రమంగా చూసుకోకపోతే మీ భూమి రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ పాఠశాలను తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని హెడ్ మాస్టర్ కు సూచించారు. అంగన్వాడీ సెంటర్ ను విజిట్ చేసి పిల్లలకు , గర్భిణిలకు పౌష్టిక ఆహారం మంచిగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సునంద, అసిస్టెంట్ సివిల్ సప్లై రోజా,ఎమ్మార్వో, ఎం.పి.డి. ఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం ..

- ప్రేమించి మోసం చేసి మరో యువతితో పెళ్లికి సిద్ధమైన కానిస్టేబుల్ నాగరాజు
- ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని ఇప్పియ్యకుండా మోసం
- వేరే అమ్మాయిని చేసుకొని ఇద్దరు పిల్లలు అయిన తర్వాత నిన్ను చేసుకుంటానని ఎగతాళి
- కట్నం కోసం వేరే యువతతో పెళ్లి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



గత మూడు సంవత్సరాల నుంచి తనను ప్రేమించి తాను లేకుంటే జీవించలేనని ఎన్నెన్నో మాయమాటలు చెప్పి ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మని మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు ఓ కానిస్టేబుల్.ఇది తెలిసిన ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. యువతి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేటలో పోలీస్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని తన వెంటపడి నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి ప్రేమించినట్లు చెప్పాడు. ఈ నేపథ్యంలో అప్పటి నుండి ఒకరిని చూడకుండా ఒకరు ఉండలేకపోయారు. యువతి పలుమార్లు నాగరాజుతో మనం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అనగా ఇప్పుడెందుకు తొందర నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా కొన్ని డబ్బులు ఖర్చవుతాయి అని చెప్పి తన దగ్గరి నుంచి లక్ష యాభై వేలు డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కొన్ని రోజులు ఆగమని యువతిని మభ్య పెడుతూ వచ్చాడన్నారు. ఈ క్రమంలో మరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి మూడు రోజుల క్రితం ప్రియుడి ఇంటికి చేరుకోగా ఊర్లో పండుగ ఉంది అయిపోయిన తర్వాత గురువారం మాట్లాడదామని నాగరాజు తల్లిదండ్రులు పెద్దమనుషుల సమక్షంలో చెప్పడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పలుమార్లు కట్నం కింద భూమి రాసిస్తారా, ఎన్ని లక్షలు ఇస్తారని అడిగాడని, మేము కట్నం ఎక్కువ ఇవ్వలేమని కట్నం కోసమే వేరే అమ్మాయిని పెళ్లి చేసుకొని నన్ను మోసం చేశాడని యువతి తన గోడును వినిపించారు. ఈ క్రమంలో ప్రియురాలు పంపించిన అమౌంట్ తాలూకా వివరాలు ఫోన్లో డిలీట్ చేశాడని అన్నారు. ప్రియురాలు నన్నెందుకు పెళ్లి చేసుకోవని గట్టిగా నిలదీయడంతో ఫస్ట్ వేరే అమ్మాయిని పెళ్ళి చేసుకొని ఆమెకి ఇద్దరు పిల్లలు అయిన తర్వాత నిన్ను చేసుకుంటా అని చెప్పి చులకనగా మాట్లాడాడని అన్నారు. ప్రియుడి కుటుంబ సభ్యులు చెప్పిన మాట ప్రకారం గురువారం ప్రియుడు ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తోంది. తీరా ఊరు పెద్ద మనుషులు ప్రియుడు నాగరాజుతో మాట్లాడితే నేను పెళ్లి చేసుకున్నాను అని వేరే యువతితో పెళ్లి చేసుకున్న ఫోటోలు పంపించి మానసికంగా అవమానించారు. నాగరాజు మామ అయిన రాంపక నారాయణ నాగరాజు బావ అయిన రాంపాక మనోజ్ కలిసి ఇదంతా నడిపిస్తున్నారు. రాంపాక మనోజ్ ఎర్రబెల్లి దయాకర్ దగ్గర పీఏగా చేస్తున్నానని చెప్పి నాకు జాబ్ ఇప్పిస్తానని ఇప్పియ్యకుండా నా దగ్గర నాగరాజు ద్వారా డబ్బులు తీసుకొని నమ్మించి మోసం చేశారు. ఇలాంటి అన్యాయం మరి ఏ ఆడపిల్లకు జరగకుండా కానిస్టేబుల్ నాగరాజు పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మాకు తగిన న్యాయం చేయాలని ప్రియురాలు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999